జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 26 ఏప్రిల్ 2026 పేజీలు : 14





2 లో..

## స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

# మురికివాడలు లేని మిర్యాలగూడ నిర్మాణం మా సంకల్పం..!

**అర్హులైన ప్రతి పేదవాడికి గూడు దక్కే వరకు విశ్రమించం**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మతులు వేగవంతం చేయండి**

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):**

మురికివాడలు లేని నవ మిర్యాలగూడను నిర్మించడమే తన సంకల్పమని, అర్హులైన ప్రతి పేదవాడికి గూడు దక్కే వరకు విశ్రమించమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ...మిగతా 2లో






# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

**మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి..**

**నూతనకల్...ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వారానికి ఒకసారి నీరు నిలువ లేకుండా డ్రై డే పాటించి దోమల నివారణకు దోహదపడినట్లయితే ఎలాంటి రోగాల బారిన పడకుండా కాపాడబడతారని మండల వైద్యాధికారి...మిగతా 2లో

# పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**


వార్త 2లో

# 27న బంద్ విజయవంతం చేయాలి

**ప్రజా జ్యోతి నకిరేకల్ :**

ఈ నెల 27వ తేదీన నకిరేకల్ ఫిర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు బంద్ను విజయవంతం చేయాలని అ'సోసియేషన్ నాయకులు ఎం. కృష్ణమూర్తి, కె. శ్రీనివాస్, బెల్లె గోవర్ధన్, జి. సూర్యప్రకాష్ రావు తెలిపారు. డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా అసోసియేషన్ న్యూఢిల్లీ, తెలంగాణ ఫర్టిలైజర్స్, డీలర్స్ అసోసియేషన్ సూచనల మేరకు మహారాష్ట్ర అసోసియేషన్ వారి నిరవధిక బంద్ కు మద్దతుగా ఒక రోజు బంద్ చేస్తున్నట్లు వారు తెలిపారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

### అన్నదానం పుణ్యకార్యం

### ట్రస్ట్ కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):**

సమాజంలో ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం అన్ని దానాల కంటే మిన్న అని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు పేర్కొన్నారు.స్వర్గీయ కందిబండ ప్రణీల్ ఆకస్మిక మరణం ఆ కుటుంబంలో తీరని లోటు మిగిల్చినప్పటికీ, ఆ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఉపేందర్ - కృష్ణవేణి దంపతులు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి కడుపునిండా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, సాయి, ప్రసాద్,స్వర్ణభారతి సందాన కర్తలు కొత్తూరు శ్రీనివాసరావు, వంగవేటి రంగారావు, చీదేళ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకరరావు, జగిని ప్రసాద్, తెలంగాణ మాలిదశ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, స్వర్ణభారతి స్వయం సేవక్ సభ్యులు ఓరుగంటి రంగారావు, తోట రమేష్, గారినే శ్రీనివాసరావు, కాళంగి వెంకటేశ్వర్లు, బోనాల సైదారావు, అన్నం వరప్రసాద్, వంకాయల ప్రసాద్, శ్రీనివాసరావు, మహిళా విభాగ నాయకులు డోగుపర్తి హైమావతి, భార్గవి, చిట్టిప్రోలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోదాడలో హిందూ సమ్మేళనం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని భారతీ నగర్ బస్తీ నివాసుల ఆధ్వర్యంలో నేడు ఆదివారం భారీ హిందూ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. గడప లోపల కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో సూర్యాపేట రోడ్డులోని మేళ్లచెరువు కాశీనాథం నాగరత్నమ్మ కళ్యాణ మండపంలో సాయంత్రం 5:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సమ్మేళనానికి జగిత్యాల ధర్మరక్షణ పీఠం శ్రీశ్రీశ్రీ డా. లక్ష్మీనారాయణ స్వామీజీ విశిష్ట అతిథిగా హాజరై అనుగ్రహ భాషణం చేయనున్నారు. ఇరుకుళ్ళ చెన్నకేశవరావు అధ్యక్షతన జరిగే ఈ సభలో ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ కాసం సత్యనారాయణ ప్రధాన వక్తగా, పర్వతం సంధ్యారాణి మహిళా వక్తగా పాల్గొంటారు. ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ ఆశ్రిత రెడ్డి అన్నారు.శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం 2030 నాటికి మలేరియా నిర్మూలన దేశంగా చేయగలం అనే ప్రేరణతో ముందుకు సాగాలనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మలేరియా హాని కలిగించే ఆడ అనాఫిలిస్ దోమ మన ఇంటి పరిసరాలలో వాడకం నీటిలో స్థావరం ఏర్పాటు చేసుకొని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి రాత్రిపూట కుట్టడం వలన ప్లాస్మోడియం పాల్షిపరం , ప్లాస్మోడియం వైనాక్స్ మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలకు జాలీలు బిగించాలని, దోమతెరలు వాడాలని, దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా జ్వరం బారిన పడినట్లు అనిపిస్తే వెంటనే ఆరోగ్య సిబ్బంది లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు నిర్వహించుకొని నిర్ధారణ అయితే వెంటనే తగిన మందులను వాడాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మురికివాడలు లేని మిర్యాలగూడ నిర్మాణం మా సంకల్పం..!

### అర్హులైన ప్రతి పేదవాడికి గూడు దక్కే వరకు విశ్రమించం

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మతులు వేగవంతం చేయండి

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

(మొదటి పేజీ తరువాయి)



పంపిణీకి రంగం సిద్ధమవుతోంది. శనివారం మిర్యాలగూడ పట్టణం సమీపంలో గతంలో నిర్మించి, వృధాగా ఉన్న డబుల్



బెడ్రూం ఇళ్లను స్థానిక సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు . ఇటీవల ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు అందించేందుకు నిర్ణయించింది.ఈ మేరకు మున్సిపాలిటీ, ఆర్అండ్ బి ,విద్యుత్ శాఖ అధికారులతో మరమ్మతులు చేపట్టారు. ఇళ్ల సముదాయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను వారు నిశితంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్లను వీలైనంత త్వరగా పంపిణీ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ మరియు విద్యుత్ సౌకర్యం వంటి అన్ని ప్రాథమిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాన్నారు .పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను సైతం అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించి, పనుల్లో నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గడువులోగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ పి. శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ , ఆర్ అండ్ బి విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

**నల్గొండ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో పస్తాం శ్రీను సంధ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇంటితో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో 3500 ఇండ్లు, నల్గొండ పట్టణంలో 650 ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ. 5లక్షలతో పాటు కొంత మొత్తాన్ని కలుసుకుని ఇండ్లు నిర్మించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్గొండ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,34 డివిజన్



కార్పొరేటర్ ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, కత్తుల రాంబాబు, నిమ్మనగోటి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, పసత్ అలీ, చెరుపల్లి మురళి, గోవర్ధనగిరి, బొజ్జ వెంకన్న, గుజ్జుల నాగిరెడ్డి, రమేష్ గౌడ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ లేకుండా సీడ్స్ ఫర్టిలైజర్స్ విక్రయించరాదు

## - ఈపాస్ విధానం తప్పనిసరిగా పాటించాలి

## - వ్యవసాయ శాఖ ఏడి సరిత



**హాలియా,ఏప్రిల్25(ప్రజా జ్యోతి)**

లైసెన్స్ లేకుండా సీడ్స్ ఫర్టిలైజర్స్ ఎరువులు విక్రయించరాదని హాలియా వ్యవసాయ శాఖ ఏడి సరిత తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ నేపథ్యంలో శనివారం హాలియా వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాల సీడ్స్ పెస్టిసైడ్స్ ఎరువుల డీలర్లతో కొత్తపల్లి రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా విక్రయాలు జరిపితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని స్పష్టం చేశారు. ఎరువుల విక్రయాలు ఈపాస్ విధానం ద్వారా విక్రయాలు చేపట్టాలని సూచించారు. కాలం చెల్లిన పెస్టిసైడ్స్ నిషేధిత పెస్టిసైడ్స్ విక్రయించరాదని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు పెస్టిసైడ్స్ ఎరువులకు తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలి, అట్టి బిల్లుపై రైతు డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఒకే రైతుకి అధిక మొత్తంలో విక్రయించకుండా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,డీలర్లు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి నడకే మార్గం..

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**

నేటి ఆధునిక జీవనశైలిలో వ్యాయామానికి సమయం కేటాయించడం చాలామందికి కష్టంగా మారుతోంది. అయితే ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన జిమ్‌లు, కఠినమైన వ్యాయామాలు అవసరం లేదు. ప్రతి రోజు కొద్దిసేపు నడక చేస్తేనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. నడక ఒక సాధారణ అలవాటు మాత్రమే కాదు.. ఇది శరీరానికి, మనసుకు ఒక వరం. రోజుకు కనీసం 30 నిమిషాల నడక గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్ వంటి సమస్యలను నియంత్రించడంలో నడక కీలక పాత్ర పోషిస్తుంది. నిపుణుల ప్రకారం, వేగంగా నడక చేయడం వల్ల శరీరంలో కొవ్వు కరిగి, బరువు తగ్గడమే కాకుండా, శక్తి స్థాయిలు కూడా పెరుగుతాయి. అలాగే నడక మనసులోని ఒత్తిడిని తగ్గించి, ఆందోళనను నియంత్రిస్తుంది. ఉదయం ప్రకృతి మధ్య నడక చేస్తే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. అదేవిధంగా, నిరంతర నడక వల్ల కండరాలు బలపడతాయి, జీర్ణక్రియ మెరుగవుతుంది. వయసు పెరిగేకొద్దీ వచ్చే ఎముకల బలహీనతను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా వృద్ధులకు నడక ఒక సురక్షితమైన, ప్రభావవంతమైన వ్యాయామంగా వైద్యులు సూచిస్తున్నారు. అయితే, సరైన విధంగా నడక చేయడం కూడా ముఖ్యం. సౌకర్యవంతమైన షూస్ ధరించడం, నెమ్మదిగా ప్రారంభించి క్రమంగా వేగం పెంచడం, అలాగే రోజూ ఒకే సమయానికి నడక చేయడం అలవాటు చేసుకోవాలి. “ఆరోగ్యమే మహాభాగ్యం” అంటారు. ఆ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ప్రయత్నాలు అవసరం లేదు---రోజుకు కొద్దిసేపు నడక చాలు. చిన్న అడుగులతో ప్రారంభించిన ఈ అలవాటు, మీ జీవితాన్ని ఆరోగ్యవంతంగా మార్చగలదు. ఆలోచించండి.. ఆచరించండి. అడుగు వెయ్యండి.

# గిరిజన దైవం లింగబాచ్య గుడి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన

## నిర్మాణ కమిటీ సభ్యుల ఎన్నిక

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):**

గిరిజనులు దైవంగా పూజించే లింగబాచ్య గుడి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని ప్రకాష్ నగర్ లో గల లింగాబాచ్య దేవాలయం వద్ద నిర్మాణ కమిటీ సభ్యులనుఎన్నుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రంగారెడ్డి,వరంగల్,మహబూబాబాద్,ఖమ్మం,గుంటూరు జిల్లాలకు చెందిన పూజారులు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. దేవాలయ నిర్మాణం శంకుస్థాపనను వచ్చే నెలలో చేయనున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు ఉదారంగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంగోతు చక్రి



నాయక్,మాజీ కౌన్సిలర్లు భీమ్లా నాయక్, సాంబ నాయక్ ,మాంగ్యానాయక్,మాలోతు దశరథ నాయక్,పాండు నాయక్, శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,బిచ్చ నాయక్, జనార్దన్ నాయక్,ఎర్ర నాయక్,భగవాన్ నాయక్, శ్రీరాములు, శ్రీను, జంగయ్య,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి పూజలు నిర్వహించారు.

# కళ్యాణ వెంకటేశ్వరుడి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తా...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం ఆలయ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని ఆలయ ధర్మకర్తతో అన్నారు. ఈ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ శరత్ బాబు, జయశంకర్, రామ్మూర్తి , బొప్పన రామకోటేశ్వర్ , శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్ , సత్యనారాయణ , రామచంద్ర



ప్రసాద్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందేలా కృషి

## - చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందేలా కృషి చేస్తానని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వద్ద ఉన్న మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ బెడ్ ను కౌన్సిలర్లు కోడి రెక్క భవాని ఇంద్ర కుమార్, దైద సోమసుందర్, అధికారులతో కలిసి పరిశీలించారు. సరైన నీటి ప్రవాహం, శుద్ధి ప్రక్రియ జరుగుతున్న విధానం, తాగునీటి పీహెచ్ స్థాయి వంటి అంశాలను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు అని, సేవల్లో మరింత మెరుగుదల తీసుకురావాలని చైర్పర్సన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకన్న, తదితరులు ఉన్నారు.



# కళ్యాణ వెంకటేశ్వరుడి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తా...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం ఆలయ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని ఆలయ ధర్మకర్తతో అన్నారు. ఈ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ శరత్ బాబు, జయశంకర్, రామ్మూర్తి , బొప్పన రామకోటేశ్వర్ , శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్ , సత్యనారాయణ , రామచంద్ర ప్రసాద్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలి
- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి
- హాలియాలో యువజన కాంగ్రెస్ సమావేశం

**హాలియా,ఏప్రిల్25(ప్రజా జ్యోతి)**



తెలంగాణ ప్రజా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హాలియా పట్టణంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని శనివారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చూడాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలు విష ప్రచారాలు విమర్శలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ని యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ మేడ సైదులు,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరెడ్ల నరసింహ,రేపాకుల సాయి, జానయ్య,కొత్త నాగరాజు, గుండెబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## - ఇండియన్ ప్రమాణాల బ్యూరో అధికారి సురేష్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 25, ( ప్రజాజ్యోతి ):**

కల్తీ వస్తువులవిషయంలో ప్రజలకు జరిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని భారతీయ ప్రమాణాల బ్యూరో హైదరాబాద్ శాఖ అధికారి సురేష్ వివరించారు. శనివారం దామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కల్తీపై ప్రజలకు సర్పంచ్, నల్లగొండ ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బెజ్జం సాయి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కల్తీ ఎందులో జరిగిన వెంటనే ప్రభుత్వ నిఘా సంస్థలకు, విజిలెన్సీ సభ్యులకు తెలిపి అరికట్టాలన్నారు. గ్రామ ప్రజలకు కల్తీ విషయంలో అవగాహన కల్పించే కార్యక్రమంనిర్వహించానని దిలావర్ పూర్ సర్పంచ్ సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పోలీసుల పేరుతో లక్ష దోపిడి దళారులపై కేసు నమోదు

**దేవరకొండ, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):**

పోలీసుల పేరును చెప్పి బాధితుడి నుండి లక్ష రూపాయలు వసూలు చేసిన ఇద్దరు దళారులపై దేవరకొండ పోలీసులు ఛీటింగ్ కేసు నమోదు చేశారు. తాటికొల్ గ్రామానికి చెందిన జూలూరు నాగేశ్ (30) కుటుంబ వివాదాల నేపథ్యంలో తనపై దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని నమ్మబలికిన జూలూరు రేణు గౌడ్, వెంకటయ్యలు సీఐ లక్ష రూపాయలు అడుగుతున్నారు అంటూ అతని నుండి రూ. 1 లక్ష వసూలు చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన పోలీసులు క్రైమ్ నం. 155/2026 కింద బిఎన్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో నాగేశ్‌పై దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదని తేలింది. అయితే, అతని కుటుంబ సభ్యుల మధ్య జరిగిన గొడవలపై వేరుగా కేసు నమోదైందని, అతను ఆ కేసులో బాధితుడేనని పోలీసులు తెలిపారు. నాగేశ్ భార్య ఇచ్చిన ఫిర్యాదు వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, దానిని సర్దుబాటు చేస్తామని చెప్పి దళారులు డబ్బులు వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై దేవరకొండ ఇన్స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి సమస్యలైనా నేరుగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. పోలీసు సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. పోలీసుల పేరుతో డబ్బులు వసూలు చేసే దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హిందూ బంధువులు ఒక్కటవ్వాలి: ఏరుకొండ రాము

**మల్లేపల్లి,ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి పట్టణంలో ఈనెల 26న ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు ఏరుకొండ రాము తెలిపారు. పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మార్కెట్ యార్డులో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ పూజ్యనీయ విశాఖ తీర్థ స్వామి వారు హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కొండమల్లేపల్లి



పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ వేదికపై హిందువులు ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# జనాభా గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి..

### తహసిల్దార్ శ్రీనివాసరావు..

**నూతనకల్....ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**

రాబోయే తరాల సంక్షేమ అభివృద్ధికి పునాది అయిన జనాభా గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని మండల



తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరైటర్లు, సూపర్వైజర్లకు గత మూడు రోజుల నుండి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మే11 నుండి జూన్ 9 వరకు జరిగే హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ లో అందరూ సమర్ధవంతమైన,నాణ్యమైన డేటాను సేకరించి ప్రజల సంక్షేమ అభివృద్ధిని పాలుపంచుకోవాలని పేర్కొన్నారు.మొదటిసారిగా ప్రవేశపెట్టిన సెల్ఫ్ న్యూమరేషన్ చేసుకోవడానికి ఈనెల 16 నుండి మే10 వరకు అవకాశం కల్పించారాని ఎక్కువమంది దీనిని వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,మాస్టర్ ట్రైనర్లు కొరివి మధు,గోసుల వెంకన్న,ఏ ఎస్ ఓ సందీప్ పాల్గొన్నారు.

# జన గణనపై ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలి - కమిషనర్ జి.శ్రీనివాస్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజాజ్యోతి ):**

స్వయం గృహ గణన ప్రజలు తమంతట తాము ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని స్థానిక మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం జన గణనలో భాగంగా మొదటిసారిగా స్వయం గృహ గణనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో గృహ గణన వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఎలా నమోదు చేయాలంటే జనగణన అధికారిక వెబ్‌సైట్ హెచ్టీటీపిఎస్://సెన్సస్ ఇండియా మొబైల్ నంబర్ ఎంటర్ చేసి ఓటీపీతో లాగిన్ అవ్వాలి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు 33 కాలమ్స్‌లో నింపాలి సమర్పించిన తర్వాత వచ్చే రిఫరెన్స్ నంబర్ ను భద్రపరచుకోవాలి ఇంటికి వచ్చే గణాంక అధికారికి ఈ రిఫరెన్స్ నంబర్ చెప్పాలి ప్రారంభం ఈ నెల 26 మే 10 అర్ధరాత్రి వరకు ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లేని వారు భయపడవలసిన అవసరం లేదన్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వచ్చి సర్వే చేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి గణాంక అధికారి వచ్చినప్పుడు త్వరగా పని పూర్తవుతుందన్నారు. సందేహాలు ఉంటే మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించగలరు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని, జనగణన ప్రక్రియకు సహకరించాలని కోరారు.



# ఎస్ ఐ ఆర్ లో నత్తనడక పనులపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజాజ్యోతి ):**

స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ రెవిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా మ్యాపింగ్ పనులు నత్తనడకన నిర్వాహంచడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్, జిల్లా ఎన్నికల, ఓటర్ నమోదు అధికారి ఎం. నారాయణ్ అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిర్యాలగూడ పట్టణ ఏనుమరేటర్ల (బూత్ లెవెల్ ఆఫీసర్ల) సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 50 శాతం జరగగా మిర్యాలగూడ పట్టణంలోతీ అతి తక్కువ జరిగింది కొన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 1, 2, 3 శాతం మాత్రమే జరిగిందని ముగ్గురు బూత్ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా పని చేస్తే కఠిన చర్యలు తప్పకుండ తీసుకుంటామని కోపంగా అన్నారు. పట్టణంలో అతితక్కువ జరగడంతో ఉన్నతాధికారులు ఎందుకిలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో సార్లు అవగాహనా కల్పించిన పని తీరు మారడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 10 రోజుల్లో కనీసం 70 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని కోరారు. మే నెల సెలవుల్లో కూడ పని చేయాలని ఆయన కోరారు. పూర్తి అవగాహనతో అప్పగించిన పనులు చేయాలని ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మ్యాపింగ్ సత్వరం జరిగేలా చురుకుగా పని చేయాలని ఆమె కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, మెప్మా టీఎంసి పి. బక్కయ్యలు పాల్గొన్నారు.





# పరిమళించిన దాతృత్వం

### బాల్యమిత్రుని కుటుంబానికి చేయూత

నేరేడుచర్ల ఏప్రిల్ 25 ( ప్రజాజ్యోతి )
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమారం గ్రామానికి చెందిన కొమ్రరాజు పుల్లయ్య పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతుడు పుల్లయ్య సోమారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశాడు.పుల్లయ్య మృతికి తీవ్ర దిగ్భ్రాంతి చెందిన తనతో చదువుకున్నటువంటి మిత్రులు తన కుటుంబానికి ఏ విధంగానైనా ఆసరా అందించాలని సదుద్దేశంతో 40000 (నలభై వేల) రూపాయలు సేకరించి పేదరికంలో ఉన్న భార్య లలిత,కుమార్తె త్రివేణులకు అందజేశారు.పుల్లయ్య లేని లోటును తీర్చలేము కానీ



ఎల్లవేళలా తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని జడ్.పి.హెచ్.ఎస్ సోమారం గ్రామానికి చెందిన 2002 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులందరూ వారికి భరోసాని ఇచ్చారు.వీరు చేసిన ఇంత మంచి పనికి వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సోమారం గ్రామస్తులు వీరందరినీ అభినందించారు.

# వాసవి జయంతిని ప్రభుత్వ వేడుకగా నిర్వహించడం హర్షనీయం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**

ఆర్యవైశ్య కుల దైవం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకను ప్రభుత్వ వేడుకగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు పేర్కొన్నారు. వాసవి జయంతిని ప్రభుత్వ వేడుకగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో శనివారం స్థానిక వాసవీభవన్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య కుల దేవత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వేడుకగా గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వం వైశ్య జాతికి ఇచ్చిన ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య సమాజం రేవంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. అదేవిధంగా వైశ్య కార్పొరేషన్ కు అధిక నిధులను కేటాయించి రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గరినే శ్రీధర్, పందిరి సత్యనారాయణ, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, వంగవీటి నాగరాజు, గుడుగుంట్ల సాయి, రమేష్, గరిడేపల్లి లక్ష్మణరావు, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# రఘునాధపురంలో సిద్ధిరాములు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద



రాజాపేట ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గుర్రం సిద్ధి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. సందర్భంగా సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సట్టు తిరుమలేష్. సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, సందిల భాస్కర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, కట్కం పెద్ద వెంకటేష్, కొండం రాజు, రామిండ్ల నరేందర్, గుర్రం నర్సిములు, మర్ల నాగరాజు, నల్ల అశోక్, కటకం నాగభూషణం, బోగ రాజు, డొంకెన మహేందర్ గౌడ్, చింతల రాజు, విష్ణు, తుంగ పృధ్వి, గొర్రెంకల సాయి ఉన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి స్థల వితరణ !

### రూ.10 లక్షల ప్లాట్ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేసిన ఎన్నారై నారాయణ దంపతులు

**మోత్కూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**

ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ మోత్కూర్ శాఖ భవన నిర్మాణానికి ఎస్ బి ఐ బ్యాంక్ వెనక శ్రీ భక్త మార్కండేయ ఆలయ సమీపంలో సుమారు రూ.10 లక్షల విలువ గల 104 గజాల తన సొంత స్థలాన్ని ఎన్నారై పోచం నారాయణ, హేమలత దంపతులు శనివారం రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ పత్రాలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, మోత్కూర్ శాఖ అధ్యక్షులు ఓ.సత్య నాథ్ లకు స్వయంగా అందజేశారు. రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో తాను భాగస్వామి కావాలనే ఉద్దేశ్యంతో స్థలాన్ని



వితరణగా ఇచ్చినట్లు తెలిపారు. భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఇచ్చిన దాత నారాయణ దంపతులను జిల్లా చైర్మన్ లక్ష్మి నర్సింహారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మోత్కూర్ రెడ్ క్రాస్ శాఖ తరపున దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యుడు ఎం.డి.అహ్మద్ ఉన్నారు.

# దుశర్ల సత్యనారాయణ ను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నేతలు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి) : తాను పెంచిన అడవిలో ఇటీవల దాడి కి గురై గాయపడిన జలసాధన సమితి ఉద్యమ నాయకుడు, పర్యావరణ ప్రేమికుడు దుశర్ల సత్యనారాయణను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పరామర్శించారు. నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను శనివారం మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ప్రముఖ కవి గాయకుడు జయరాజ్, సంపత్ తదితరులు దుశర్ల సత్యనారాయణ పరామర్శించారు. ఇటీవల ఆయన పెంచిన సొంత అడవిలో ఉన్న సమయంలో కొందరు దుండగులు దాడి చేసి గాయపరిచారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు.



# ఎంపీడీవో ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన.....

### సోమవారం కారోబార్ పై సర్పంచ్ భర్త దాడి పట్ల కారోబార్ల సంఘం ఆగ్రహం....



**రాజాపేట, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలం సోమవారం గ్రామ కారోబార్ మార్క బాలరాజును అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త యాకుబ్ శనివారం అకారణంగా దాడి చేశాడని ఆరోపిస్తూ రాజాపేట మండల కారోబార్ల సంఘం గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎంపీఓ ఆవుల కిషన్ కు వినతిపత్రం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ గొలుసుల అనూష భర్త అయిన యాకూబ్ కారోబార్ బాలరాజును దుర్భాషలాడి, కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# డైవర్షన్ రోడ్డు పునరుద్ధరించాలి.

**రాజాపేట ఏప్రిల్ 25 :(ప్రజా జ్యోతి )**

పొట్టిమర్రి వాగులో బ్రిడ్జి నిర్మాణం భాగంలో కాళేశ్వరం నీళ్ల వరద తాకిడికి తెగిపోయిన డైవర్షన్ రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని బీజేపీ మండలాధ్యక్షుడు మేక రమేష్ కోరారు. శనివారం మండలంలోని పొట్టి మర్రి వాగు వరద తాకిడికి తెగిపోయిన డైవర్షన్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైవర్షన్ రోడ్డు తెగిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. నెల రోజుల నుంచి కాలేశ్వరం నీళ్లు ప్రవహిస్తున్న మండలంలో ఒక్క చెరువు నింపిన దాఖలాలు లేవన్నారు. వెంటనే డైవర్షన్ రోడ్డును పునరుద్ధరించి ప్రయాణికులు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పొట్టి మర్రి చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి



మాధురి చంద్ర, దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి,మార్క శివ,గుజ్జ రాంచెంద్రం,నీల రాజు,బూరెల్ల శ్రీనివాస్, బీమనపల్లి రమేశ్,పెంట రామకృష్ణ,మెండు మనికుమార్ రెడ్డి, గుళ్లపల్లి వెంకటేష్ కాంకోజు భాస్కర్, జంగిటి మహేష్,పిల్లిట్ల సింహాద్రి మరియు మహిళా నేతలు లక్కాకుల మాధవి, భీమనపల్లి రమాదేవి భూరెలా శ్రీవాణి పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## - ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్‌లోని ముత్యాలమ్మ గుడి డౌన్ వద్ద శనివారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది,స్థానిక పట్టణ పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం నల్గొండ జిల్లా చర్ల గౌరారం గ్రామానికి చెందిన దండుగుల శ్రీను తండ్రి రాములు తన కుమారుడు మహేష్ కొంతమంది కుటుంబాలతో మిరప కూలీల నిమిత్తం ఆంధ్ర ప్రాంతంలో మార్సంపేట కు వెళ్లి అక్కడే రెండు నెలలు ఉండి పనులు ముగించుకొని తిరిగి చర్ల గోరారం వెళ్తుండగా,నాగార్జునసాగర్ ముత్యాలమ్మ గుడి సమీపంలోని ప్రమాదకరమైన మలుపు వద్దకు రాగానే ఒక్కసారిగా అదుపుతప్పింది ఒక్కసారిగా బైక్ కిందపడటంతో, వాహనాన్ని నడుపుతున్న శ్రీను తలకు బలమైన గాయమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు,మృతుడు శ్రీనుకు భార్య,ఇద్దరు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటూ కూలీ పనులు చేసుకునే శ్రీను మరణించడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీను కుమారుడు దండుగుల మహేష్‌ను చికిత్స నిమిత్తం వెంటనే సమీపంలోని స్థానిక కమల నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

ఘటనా స్థలానికి చేరుకున్న నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# టీపీసీసీలో మునుగోడు నుంచి ఎంతమందికి అవకాశం..!?

**రాష్ట్ర కాంగ్రెస్ ను ప్రక్షాళన చేస్తున్న ఇన్చార్జి మీనాక్షి నటరాజన్**

**పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులంటున్న మీనాక్షి నటరాజన్**

**రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో మునుగోడు నేతలకు అవకాశం లభిస్తుందా..!**

**టి పి సి సి, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలు**

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి) :**

త్వరలో ఏర్పడబోయే తెలంగాణ పిసిసి కార్యవర్గంలో, రాష్ట్ర కార్పోరేషన్ పదవులలో మునుగోడు నియోజకవర్గంలోని నేతలకు ఎంతమందికి అవకాశం లభిస్తుందోనని పలువురు నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేస్తూ వస్తున్నది. గత కమిటీల స్థానంలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు వస్తాయని పైరవీలు పనికిరావని మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అందుకు తగినట్లుగా ఆమె తమ కార్యాచరణను అమలు చేస్తున్నారు. గతంలో ఉన్న గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యవర్గాలన్నింటినీ రద్దు చేశారు. నూతనంగా రాష్ట్ర టిపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన మీనాక్షి నటరాజన్ పార్టీ ప్రక్షాళన పై తన మార్కును స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర కార్యవర్గంలో 30 మందిని ఉపాధ్యక్షులుగా, 70 మందిని ప్రధాన కార్యదర్శులుగా, మరో 60 మందిని కార్యదర్శులుగా నియమించనున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. పూర్తిస్థాయిలో జిల్లా, రాష్ట్ర కమిటీలను నియమించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. గ్రామం నుంచి రాష్ట్రం వరకు అన్ని స్థాయిలలో పార్టీ కమిటీలను నియమించిన తర్వాతే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు వివరించినట్లుగా తెలుస్తుంది. గత సాధారణ ఎన్నికల్లో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన పలువురికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు వరించాయి. కార్పొరేషన్ పదవుల కాల పరిమితి మరో రెండు నెలల్లో పూర్తికావస్తున్నది. మళ్లీ నూతనంగా కార్పోరేషన్ చైర్మన్లు డైరెక్టర్లను నియమించే అవకాశం ఉన్నది. దీనితో ఆ పదవుల కోసం ప్రతి నియోజకవర్గం నుంచి పలువురు నేతలు పైరవీలు చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. టిపిసిసి ఉపాధ్యక్షునిగా పనిచేసిన తుంగతుర్తి నియోజకవర్గానికి చామల కిరణ్ కుమార్ రెడ్డికి యాదాద్రి భువనగిరి ఎంపీగా అవకాశం లభించింది. జిల్లా నుంచి ఇప్పటివరకు ఆలేరు నియోజకవర్గం నుంచి జనగామ ఉపేందర్ రెడ్డి, భువనగిరి నుంచి ప్రమోద్ కుమార్, మునుగోడు నుంచి చలమల్ల కృష్ణారెడ్డి గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడబోయే రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంలో మళ్లీ వీరంతా ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వాలని కోరుతునట్లుగా తెలుస్తుంది.

### మునుగోడు నియోజకవర్గం నుంచి ...

మునుగోడు నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఉన్న కైలాస్ నేతకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వరించింది. మరో ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన చలమల్ల కృష్ణారెడ్డి, పాటు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ గా పనిచేసిన వెన్ రెడ్డి రాజు, తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు వివిధ హోదాలలో పనిచేసిన జక్కలి ఐలయ్య యాదవ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ గా పని చేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు జడ్పిటిసి గా పనిచేసిన నారబోయిన రవి ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఇతర పదవుల కోసం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీగా, జెడ్ పి టి సి గా పనిచేసిన గిరిజన మహిళ నేత వాంకుడోత్ బుజ్జి నాయక్ సైతం ఎస్ టి, మహిళా కోట లో పిసిసి కార్యవర్గంలో ఏదైనా పదవి కావాలని ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నియోజకవర్గంలో నుంచి టీపీసీసీ, బ్లాక్, మండల కార్యవర్గాలలో తన అనుచరులను ఎంపిక చేయించే అవకాశాలు ఉన్నట్లు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వివరిస్తున్నారు.

పైరవీలు లేకుండాపార్టీ, నామినేటెడ్ పదవులకు అవకాశం

పైరవీలకు అవకాశం లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధం లేకుండానే తను నియమించిన అనుచరుల ద్వారా క్రింది స్థాయి నుంచి నాయకుల పనితీరుపై రిపోర్టులను తెప్పించుకొని పిసిసి, డిసిసి కార్యవర్గాలలో చోటు కల్పిస్తారని, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ తదితర నామినేటెడ్ పోస్టులకు కూడా పేర్లను సిఫారసు చేస్తారని మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతున్నది. మరి కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గంలో, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులలో మునుగోడు నియోజకవర్గం నుంచి ఎంతమందికి అవకాశం లభిస్తుందో వేచి చూడాల్సిందే.









# హిందూ సమ్మేళనం కోర్ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ సత్యనారాయ ణ స్వామి దేవాలయంలో శనివారం హిందూ సమ్మేళనం కోర్ కమిటీ ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ యొక్క నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షులు దుర్గాప్రసాద్,జనరల్ సెక్రటరీ కొమ్ము రాందాసు,కార్యనిర్వాహక అధ్యక్షులు వి.వి.రామారావు,కోశాధికారి కె.పి. వెంకటేశ్వర్లు,ఉప కోశాధికారి తంగరాజు గౌరవ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, రామకృష్ణారెడ్డిలు నియమితు లయ్యారు,
గౌరవ సలహాదా రులుగా కే.బాలాజీ జి.ప్రభాకర్ రెడ్డి,నర్సింహా రెడ్డి,వీరితో పాటు పలువురిని,ఉపాధ్యక్షులుగా,కార్యదర్శులుగా మరియు మహిళా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచారానికి,ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు కృషి చేస్తామని,అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు రమేష్ జి,నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏఎస్ఐ పుల్లయ్య,చంద్రమౌళి ,బ్రహ్మం,శేఖర్,ఎర్రబోయిన రాజు,కాటు కృష్ణ, తంగరాజు,బాలాజీ,మోహన్ నాయక్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జనగణన-2027 స్వీయ గణనపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**భువనగిరి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్):**

జనగణన-2027లో భాగంగా నిర్వహించే స్వీయ గణన కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డిజిటల్ సాంకేతికతను వినియోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. స్వీయ గణన కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు,



యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజూ స్వీయ గణన వివరాలను నవీకరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జనాభా ప్రాతిపదికన అమలవుతాయని, స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు. ష్ట్రిజూం://ంఏ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ?? వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో స్వీయ గణన చేసుకోవచ్చని, అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐడీ అందించవచ్చని తెలిపారు. జనగణన అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.దినపత్రికలు, లోకల్ కేబుల్ చానళ్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, కార్యాలయ ప్రదర్శనల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఇరాన్ నాయకుల మధ్య విభేదాలు..

## లీక్ అయిన రహస్య లేఖలో ఏముంది..

**హైద్రాబాద్**

యుద్ధం మొదలైన తొలి రోజునే అగ్ర నాయకత్వాన్ని కోల్పోయినప్పటికీ అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ ధీటుగా ఎదుర్కొని ప్రపంచాన్ని అబ్బురపరిచింది. అధికారాలను, బాధ్యతలను ఎక్కడికక్కడ వికేంద్రీకరించడంతో అన్ని విభాగాలు చక్కటి సమన్వయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఎదురుదాడికి దిగాయని విశ్లేషణలు వినిపించాయి. అయితే ప్రస్తుతం ఇరాన్ నాయకులు, కీలక అధికారుల మధ్య అంతర్గత విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి . ఇటీవల మొజ్తబా ఖమేనీకి కొందరు నాయకులు, అధికారులు పంపిన ఒక రహస్య లేఖ వెలుగులోకి రావడంతో, ఇరాన్ నాయకత్వంలో విభేదాలు ఉన్నట్టు బహిర్గతమైంది. ప్రస్తుతం ఇరాన్‌లో ముఖ్యంగా రెండు వర్గాలు కనిపిస్తున్నాయి. మొదటి వర్గం.. కఠిన వైఖరి ఉన్న అతివాదులు. రెండో వర్గం.. చర్చలకు సిద్ధంగా ఉన్న మితవాదులు. అమెరికాతో చర్చల విషయంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారట. ప్రస్తుతం కీలక నిర్ణయాలు ఐఆర్‌జీసీ చేతుల్లోకి వెళ్లినట్టు సమాచారం.అతివాదులు, మితవాదుల మధ్య అణు ఒప్పందంపై తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, అణు సమస్యపై అమెరికాతో తీవ్రంగా చర్చలు జరపడం తప్ప మరో మార్గం లేదని ఖమేనికి రాసిన రహస్య లేఖలో మితవాదులు పేర్కొన్నారు. ఆ లేఖలో మహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్, అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, ముస్తఫా పౌర్ మొహమ్మది వంటి ప్రముఖుల సంతకాలు ఉన్నట్లు సమాచారం. ఈ కీలక నాయకులు అమెరికాతో చర్చలు సాగించాలని కోరుకుంటున్నారు. మరోవైపు అమెరికా డిమాండ్లకు తలొగ్గకూడదని, అణు కార్యక్రమంపై ముందుకు వెళ్లాలని ఐఆర్‌జీసీ సహా అతివాద వర్గాలు భావిస్తున్నాయట. అమెరికాతో చర్చలు జరపాలా లేక ఘర్షణను కొనసాగించాలా అనే విషయంలో నాయకత్వంలో పెరుగుతున్న విభేదాలను తాజా లేఖ బహిర్గతం చేసింది.

# ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఫిక్స్.. భారీ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..

**హైదరాబాద్,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది.ముఖ్యంగా వీమీ ూాష్ట్రుంవ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.